రంగి చాలా సేపట్నుంచి అతన్ని చూస్తూనే ఉంది. 'అతని పాటికి అతను ఏవో ప్రశ్నలు అడుగుతున్నాడు. తనేవో సమాధానాలు చెబుతోంది. తను చెప్పినదాన్ని బట్టి కాగితాల మీద రాసుకుంటున్నాడు. మళ్లీ అడుగుతున్నాడు. తనేం చెప్పిందో తనకు తెలిసి ఛస్తేగా!

అతను వచ్చిన దగ్గర్నుంచీ గుండె గుబులుగానే ఉంది. భలే అందగాడు! గవర్న మెంటు ఆఫీసరుట. ఈ కొండల్లో ఉండేవాళ్ల బతుకు బాగుచేయడానికి అప్పులిచ్చే అధికారట. ఆ ఒడ్డూ, పొడుగూ, ఎర్రటిశరీరం, తెల్లబట్టలూ, ముఖం మీద చిరునవ్వు - మంచివాడిలాగే ఉన్నాడు.

ఎంత మంచి వాడు కాకపోతే, గుడిసెలో తను తప్ప ఎవరూ లేరని తెలిసినా, వెర్రిమొర్రి చూపులు చూడకుండా సూటిగా తన ముఖంలోకే చూస్తూ మాట్టాడతాడు? ఆ చూపులే భలే అందంగా ఉన్నాయి. టూరింగ్ టాకీస్‌లో వేసే సినిమాల్లో హీరోల్లా ఉన్నాడు. ఈ బాబు పెళ్లాం ఎలా వుంటుందో. ఆవిడా, పిల్లలూ కూడా మల్లెపూలలా ఉండి ఇంగ్లీషూ, తెలుగూ చకచకా మాట్లాడేస్తూంటారు కాబోలు. ఇంట్లో అందమైన ఆడది ఉంటే తనలాటి వాళ్లకేసి ఎందుకు చూస్తాడీయన?

తనేమో నల్లటి రంగు. చదువూ, సంజా లేదు. నోరిప్పితే తనో మొద్దని తెలిసిపోతుంది. ఉండేది గుడిసెలో. చేసేది బుట్టలల్లే పని. మొగుడెవడ్రా అంటే చీపుళ్లు అమ్ముతాడు. ఇలాంటి తను ఆయన కంటికి ఎలా



శృంగార వీధి

అనుతుంది? అసలు, ఆడది, గూడేనికి దూరంగా బిక్కుబిక్కుమంటూ ఉన్న ఒంటరి గుడిసెలో ఒకత్తే ఉంది. ఒంపుసొంపులతో ఉంది. ఓ చెయ్యేసి చూస్తే? అన్న ఆలోచన ఆయనకి వస్తుందా?

అతన్నని ప్రయోజనం ఏముందిలే, ఒంపు సొంపులు తనేమైనా కనబర్చిందా ఏమన్నానా? సినిమాలు చూశాక రవిక తొడగటం అలవాటయింది. ఇంకేం కనబడతాయి?

అయ్యో, అతను వెళ్లిపోతున్నాడే. పని అయిపోయిందేమో!

"వస్తాను. మీ ఆయన ఊర్నుంచి వచ్చాక మా ఆఫీసుకొచ్చి కనబడమను. లోనివ్వడానికి వీలవుతుందేమో చూస్తాను" అంటూ బయటకు వచ్చి మోటారు సైకిలు స్టార్ట్ చేయబోయేడు మోహన్రావు.

రంగి తల వూపింది మౌనంగానే. కళ్లల్లో దిగులు. కొద్దిగా కన్నీళ్లు. చీకటిపడ్డం వల్ల అతనికి కనబడలేదేమో. కనబడితే ఆగి చూసేవాడేమో. అంతలోనే ఆమె కళ్లల్లో వెలుగు. మోటారుసైకిలు చెడిపోయింది.

"క్లచ్ వైరు తెగిపోయినట్టుంది. ఇక్కడ బాగు చేసేవాళ్లెవరైనా ఉన్నారా?" అన్నాడు మోహన్రావు కంగారుపడుతూ.

"లేరు బాబూ. గూడెం వేపెళ్లినా లాభం లేదు. ఇటువైపంతా తుప్పలు. తోసుకెళ్లడం కష్టం. రాత్రిక్కడ ఉండిపోండి. పొద్దున్న గూడెంనుంచి కుర్రాళ్లను పిలుచుకొస్తే బాగు చేయిస్తారు" అంది రంగి.

అతను తిట్టుకున్నాడు. మోటారు సైకిలుతో కాస్సేపు తంటాలు పడ్డాడు. కానీ రంగి ప్రార్థనలు దేవుళ్లు విన్నట్టున్నారు. అది బాగుపడలేదు.

"రాత్రికి నేనిక్కడ ఉంటే నీకు ఇబ్బంది లేదు కదా!" అన్నాడు బిడియపడుతూనే.

"బలేవోరు. ఎవరికి తెలుస్తుంది కనక! నాతో పాటే తిని ఉందురుగాని ఈ పూటకి. ఏదో మాకాడున్నదే పెడతా. రండి, బండిని ఆపక్కగా లాగేయండి. ఎవరికీ కనబడకుండా ఉంటది" అంటూ రంగి హడావుడి చేసింది.

ఓ గంటయ్యేసరికి మోహన్రావు స్నానం చేసి, తువ్వాలు కట్టుకుని రంగి చేతి భోజనం చేస్తున్నాడు. రంగి వడ్డిస్తోంది. స్నానం చేసేక, రవిక వేసుకోలేదామె. ఒకటే ఉందట. పొద్దున్నే వేసుకుని వెళ్లేపని ఉందట. అడక్కపోయినా చెప్పింది. చెప్పాక మోహన్రావు చూపులు రవిక ఉండవలసిన స్థానాన్ని వదలలేదు. వంగి వడ్డించేటప్పుడు మరీనూ. రంగి పట్టించుకోనట్టే ఉంది. దీపం వెలుగులో ఆమె వంపులు మెరుస్తుంటే అతను అలా చూస్తూనే ఉండిపోయాడు.

భోజనమయేక తనూ చేసి, అతని నులక మంచం దగ్గరగా వచ్చి నిలుచుంది.

"పాపం, అమ్మగారు దగ్గర్లేకపోతే బాబుగార్కి నిద్ర పట్టదేమో. మా గూడెంలో చూద్దామా అంటే కాస్త కనుముక్కుతీరున్నవాళ్లే కనబడరు. ఇయ్యాల ఏం చేస్తార్, ఏటో" అంది చిలిపిగా నవ్వుతూ.

ఆమె కొంటెతనం చూసి మోహన్రావుకు ముచ్చట వేసింది. సగం లేచి, అరచేతిపై తలాన్చుకుని, "ఏం, నా ఎదురుగా ఉన్నమ్మాయికి కనుముక్కుతీరు బాగానే ఉందే!" అన్నాడు నవ్వుతూ.

"బాబుగారు పరాసికాలాడుతున్నారు. నానేవిటి, మీ ఆడాళ్లతో పోలికేవిటి?" అంది వంకర్లు తిరిగి పోతూ.

"పోలికలెందుకు? ఎవరి అందం వాళ్లదే. మీకున్న ఛాతీ, సిటీ ఆడవాళ్లలో ఎంతమందికుంటుంది?" అన్నాడు మోహన్రావు.

"బాబుగారు సరిగ్గా చూడకుండానే చెప్పేస్తున్నారే! దగ్గరగా వస్తే కదా తెలిసేది" అంది రంగి ఒక అడుగు ముందుకు వేసి.

మోహన్రావుకి ఇంతకంటే పిలుపు అక్కర్లేక పోయింది. ఐదు నిమిషాల్లో ఆమె ఒంటినంతా పరామర్శించేశాడు. రంగి కూడా నిట్టూర్పులు విడుస్తోంది.

"చీకటి, జాగ్రత్తగా చూసుకోండి... మంచం మీద వద్దు. తుంగ చాపేస్తాను" అంది రంగి. ఆమెను చాప వేయడానికి కూడా వదలడం లేదు మోహన్రావు. ఒళ్లంతా నలిపేస్తున్నాడు. ఎంత నలిపినా, ఆమె అడ్డు చెప్పకపోవటం, అతనికి మరింత మత్తిచ్చింది. "రంగీ, నువ్వు భలే నచ్చావు నాకు. నీకు తప్పకుండా లోనిస్తాను. చూడు, నన్ను ఆనందపెట్టిన వాళ్లెవరికీ నేనన్యాయం చేయలేదు. లోను తీసుకొని, గొర్రెల వ్యాపారం పెట్టుకున్నావంటే..."

రంగి గుండె కలుక్కుమంది. 'అంటే ఈ బాబు... ఆయనిచ్చే అప్పు కోసమే నేనిట్లా ... ఇదంతా... అనుకుంటున్నాడా? ఛ! తన బతుకుచెడ!'

రంగి వెంటనే మోహన్రావుని విదిలించుకుంది. పాంటు, చొక్కా మీద పడుతూంటే ఏం చెయ్యాలో తోచలేదు మోహన్రావుకి. 'ఏమయింది, వాళ్ల వాళ్లెవరైనా వచ్చిన అలికిడయిందా?' అనుకుంటుండగానే, "బాబూ, బట్టలేసుకొని బయల్దేరండి. రోడ్డు మీద ఓ అరమైలెళితే మెకానిక్కు కుర్రాడుంటాడు" అంది రంగి.

"ఏం, ఏమయింది రంగీ, ఇప్పటిదాకా బాగానే ఉన్నావుగా, రా! దగ్గరకు రా! మాట, నీకే లోను కావాలంటే అదే..."

"ఛీ! మళ్లీ అదే పాడు కూత! నీ లోను నీకాడే పెట్టుకోవయ్యా, పెద్దమనిషీ ఏదో

"రాత్రికి నేనిక్కడ ఉంటే నీకు ఇబ్బంది లేదు కదా!" అన్నాడు బిడియపడుతూనే. "బలేవోరు. ఎవరికి తెలుస్తుంది కనక! నాతో పాటే తిని ఉందురుగాని ఈ పూటకి. ఏదో మాకాడున్నదే పెడతా. రండి, బండిని ఆపక్కగా లాగేయండి. ఎవరికీ కనబడకుండా ఉంటది'

మనసు పడ్డాను. కానీ, ఉజ్జోగం అడ్డెట్టుకొని ఆడాళ్ల వెంటబడేవోడి వనుకోలేదు. పెద్ద ఇచ్చేశాడయ్యా లోను! నా పిక్క మీద ఎంట్రుకపాటి చేయదు నీలోను! అది లేకపోతే ఇన్నాళ్లూ బతకలేకపోయినామా? ఏదో ఎర్రగా, బుర్రగా ఉన్నావని బెమిసినందుకు మాబాగా బుద్ధి సెప్పావు పదపద!" అంది ఒంటినిండా చీర చుట్టుకుంటూ.